సీఎం కప్ క్రీడా పోటీలు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో సోమవారం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహకం అందించడానికి పోటీలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలతో మంచి స్నేహ భావం అవదుతుందని, ఆరోగ్యంగా ఉంటారని, ఆటలల్లో గెలుపోటములు సహజమని ప్రతిభ కనబరిచిన వారికి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి, అక్కడి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. అక్కడక్కడ క్రీడా ప్రాంగణాల ఆవరణలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. క్రీడల్లో సత్తా చాటాలని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర వాటిల్లో 18 నుంచి 36 ఏళ్ల లోపు వారికి పోటీలు ఈ నెల 17వ తేదీ వరకూ జరుగుతాయన్నారు. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తోందన్నారు. శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. క్రీడాకారుల్లు స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం ఆయా మండల కేంద్రాల్లో పోటీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆటల్లో ప్రతిభను మెరుగు పరుచుకోవడంతోపాటు గ్రామాలకు క్రీడాకారులు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి ఏడాది యువకులు క్రీడల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. పలుచోట్ల క్రీడాకారులను ఉత్సాహపరచడానికి ప్రజాప్రతినిధులు, నాయకులు క్రీడాకారులతో కలిసి ఆటలు ఆడారు. క్రీడా పోటీల ఏర్పాట్ల విషయంలో అలసత్వం వహించిన అధికారులపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యత, అంకితభావంతో పనులు చేయాలన్నారు. క్రీడాకారులు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



జమ్మికుంట: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి



చొప్పదండి: క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మానకొండూర్: మాట్లాడుతున్న జీవీ రామకృష్ణారావు



గన్నేరువరం: క్రీడాకారులతో ఎంపీపీ మల్లారెడ్డి, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

క్లుప్తంగా

రాగిజావ పంపిణీ



రాగిజావ పంపిణీ చేస్తున్న మానస

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ రాగిజావ పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పనులు చేసేటప్పుడు నీరు ఎక్కువగా తాగాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

నూతన కమిటీ



ధర్మరాజుపల్లి గ్రామ బీఆర్‌ఎస్ కమిటీ సభ్యులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామ బీఆర్‌ఎస్ నూతన కమిటీని ఆదివారం మండల అధ్యక్షుడు డా.ఐలయ్య, జెడ్పీటీసీ సభ్యులు పడిదం బకారెడ్డి, ఎంటీసీ పద్మ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని సర్పంచ్ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా బొనగాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మ రాజయ్య, ఉపాధ్యక్షులుగా వంగపండ్ల సమ్మయ్య, అంతం రాజు, సహాయకార్యదర్శిగా పుసాల తిరుపతి, కోశాధికారిగా సముద్రాల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా ధర్మారపు భిక్షపతి, మొగిళి రమేష్, కోట వెంకటస్వామి, కొలను విజేందర్‌రెడ్డి, తాండ్ర సారయ్య, చల్లూరి కనకాచారి ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.


స్నేహితుడికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన ఎండీ సర్వర్ అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. సోమవారం గ్రామంలోని పాఠశాలకు చెందిన 1993–94 పదో తరగతి విద్యార్థులు స్నేహితుడిని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.

ఉనికి కాపాడుకోవడానికే హిందూ ఏక్తా యాత్ర



మాట్లాడుతున్న పద్మాకర్‌రెడ్డి

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన హిందూ ఏక్తా యాత్ర బండి సంజయ్ తన ఉనికిని కాపాడుకోవడానికేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఏక్తాయాత్రలో హిందువులకు ఏమి కావాలో ఏమి చేస్తారో చెప్పకుండా మదర్సాల గురించి, మత రాజకీయాల గురించి వ్యాఖ్యలు చేయడంలో బండి తన ఉద్దేశ్యం తేటతెల్లం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలు రెండూ ఒకటేనని, ఎంఐఎంకు ఆర్థిక వనరులను బీజేపీ సమకూరుస్తోందని ఆరోపించారు. కరీంనగర్‌లో ఎంఐఎం అభ్యర్థిని నిలబెట్టి మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేయాలని చూస్తోందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మోహన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సలీముద్దీన్, అజయ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా కొనుగోళ్లు

- రామడుగు, కొక్కెరకుంట సింగిల్ విండోల ఆధ్వర్యంలో కేంద్రాలు
- వెదిర, చిప్పకుర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో
- లక్ష క్వింటాళ్ల ధాన్యం సేకరణ
- ఇటీవల అకాల వర్షాలు, వడగండ్లతో రైతులకు భారీ నష్టం
- ముదురుతున్న కొంతమేర ఊరట



రామడుగు సహకార సంఘం వెదిర కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేస్తున్న హమాలీలు

రామడుగు: మండలంలోని 23 గ్రామాల్లో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రామడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో 18, కొక్కెరకుంట సహకార సంఘం ఆధ్వర్యంలో 6, ఐకేపీ ఆధ్వర్యంలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారులు ధాన్యం సేకరిస్తున్నారు. ఇటీవల రైతులు ఊహించని విధంగా అకాల వర్షాలు, వడగండ్లతో భారీ నష్టం జరిగింది. ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతుండటంతో ముమ్మరంగా తూకాలు వేగంగా సాగుతున్నాయి. దీంతో రైతులు కొంతమేర ఊరట చెందుతున్నారు.

లక్ష క్వింటాళ్లకుపైగా..

రామడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో 81,450 క్వింటాళ్లు, కొక్కెరకుంట సహకార సంఘం ఆధ్వర్యంలో 17,000 క్వింటాళ్లు, ఐకేపీ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల ద్వారా 5,762 క్వింటాళ్ల ధాన్యం తూకం వేసి మిల్లులకు సరఫరా చేశారు.

సహకరిస్తున్న వాతావరణం..

వారం రోజుల నుంచి ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో వరి కోతలు జోరుగా సాగుతున్నాయి. రైతులకు వాతావరణం అనుకూలిస్తుండటంతో దాదాపు 90 శాతం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. తేమశాతం కూడా వస్తుండడంతో తూకం వేస్తూ రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. మండలంలోని కొనుగోలు కేంద్రాల ద్వారా మరో 70 వేల క్వింటాళ్ల ధాన్యం తూకం వేయాల్సి ఉంది. కేంద్రాలలో పోసిన ధాన్యం మరింత వేగంగా తూకం వేసి మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు.

మిల్లులకు పంపించాం



రామడుగు సహకార సంఘం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నాం. ఇప్పటి వరకు దాదాపుగా 80 వేల క్వింటాళ్ల ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపించాం. త్వరలో మిగతా ధాన్యం తూకం వేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

– వీర్ల వేంకటేశ్వర్‌రావు, రామడుగు సింగిల్ విండో చైర్మన్

వర్షాలతో ఇబ్బందిపడ్డాం



ఇటీవల అకాల వర్షాలతో ఇబ్బందిపడ్డాం. తేమశాతం రాకపోవడంతో ధాన్యం ఆరబోసి అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. వారం రోజులుగా ఎండలు బాగా కొడుతున్నాయి. దీంతో వడ్లు ఎండి తేమశాతం వస్తుండడంతో అధికారులు తూకం వేస్తున్నారు.

– ఎడవెల్లి రవీందర్‌రెడ్డి, రైతు, వెదిర

మొగిలిపాలెంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలో పాల్గొన్న గ్రామస్తులు

తిమ్మాపూర్: మండలంలోని మొగిలిపాలెం గ్రామంలో శ్రీభూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు గ్రామస్తులు ప్రత్యేకంగా గణపతిపూజ, అఖండ దీపారాధన, అభిషేకాలు, శ్రీసూక్తం, భూసూక్తం గ్రామ రక్షణ హోమం నిర్వహించారు. గ్రామ ప్రజలు అమ్మవార్లను దర్శించుకున్నారు. వేడుకల్లో సర్పంచ్ మోరపల్లి సుస్మిత రమణారెడ్డి, ఎంపీటీసీ పాశం ప్రియఅశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా భర్తీ చేసేదెన్నడు..!

చిగురుమామిడి: తహసీల్దార్ కార్యాలయంలో పలు పోస్టులు ఏళ్లు గడుస్తున్నా ఖాళీగా ఉంటున్నాయి. దీంతో ఇతర అధికారులపై పనిభారం పడుతోంది. జూనియర్ అసిస్టెంట్ పోస్టు 14 నెలలుగా, టైపిస్టు పోస్టు మూడున్నరేళ్లుగా భర్తీకి నోచుకోవడంలేదు. ఆరునెలలుగా అటెండర్ పోస్టు ఖాళీగా ఉండటంతో ఆయా గ్రామాల వీఆర్‌ఏలతో అధికారులు కాలం వెళ్లదీస్తున్నారు. 317 జీవో అమలులోకి రావడంతో ఇక్కడ పనిచేసిన ఆయా పోస్టులు ఖాళీ అయ్యాయి. జిల్లా రెవెన్యూ అధికారులు భర్తీపై దృష్టి సారించకపోవడంతో ఆర్‌ఐలపై పనిభారం పెరుగుతోంది. జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు పోస్టుల్లో ఆయా గ్రామాల్లోని వీఆర్‌ఏలు తాత్కాలికంగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయినా కార్యాలయానికి వచ్చే రైతులు, ఇతరులకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోతున్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయి అధికారులను తక్షణం నియమించాలని కార్యాలయానికి వచ్చేవారు కోరుతున్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ చాంబర్

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు

మానకొండూర్: మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీలు ఉండింటి సులోచన శ్యామ్సన్, పిట్టల కవిత, రామంచ గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రహమత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకల్లో అపశృతి

ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చగా మిరుగులు వేడుకల కోసం ఏర్పాటు చేసిన టెంటుపై పడ్డాయి. ఈ క్రమంలో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో ఆందోళనకు గురైన కార్యకర్తలు వెంటనే తేరుకొని మంటలను ఆర్పేయడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



కేక్ కట్ చేస్తున్న జీవీ రామక్రిష్ణారావు

భారత రాజ్యాంగ గ్రంథాలను పంపిణీ చేయాలి

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యావంతులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాలను ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు తాళ్ల నరేశ్ అన్నారు. సోమవారం పలువురితో కలిసి తహసీల్దార్ ముబీన్‌అహ్మద్‌కు వినతిపత్రం అందించారు. మేధావులు, విద్యావంతులకు రాజ్యాంగంలోని కొన్ని అంశాలపై అవగాహన కల్పించాల కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు జిల్లెల్ల సురేశ్, నవీన్, మాతంగి అనిల్, భూపతి రమేశ్ పలువురు ఉన్నారు.



వినతిపత్రాన్ని చూపిస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో సోమవారం బైక్, కారు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. నర్సంపేటకు చెందిన రాజు, కవిత, చిన్నారితో కలిసి ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళ్తుండగా బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడినవారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కరీంనగర్: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) నుంచి మంజూరైన చెక్కులను సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కరీంనగర్‌లోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన పి.అశోక్‌కు రూ.22 వేల చెక్కు, మారుతినగర్‌కు చెందిన కె.దివ్యకు రూ.36 వేల చెక్కును అందజేశారు.

‘సుధ’కు డాక్టరేట్

కరీంనగర్: కరీంనగర్‌లోని సుభాష్‌నగర్‌కు చెందిన కె.సుధ కాకతీయ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ అందుకుంది. కామర్స్ విభాగంలో ప్రొఫెసర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో హెచ్‌ఆర్ పాలసీస్ అండ్ ప్రాక్టీసెస్ ఇన్ ఆర్టీసీ–ఏ జోనల్ కంపారిజన్ అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు ఆమె పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్నారు.

కంటి వెలుగు శిబిరాలు విజయవంతం



కంటి వెలుగు సిబ్బందిని సన్మానిస్తున్న వైద్యులు

ఇల్లందకుంట: మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో కొనసాగిన కంటి వెలుగు శిబిరంలో భాగంగా 139 మందికి వైద్యులు కంటి పరీక్షలు చేసి 25 మందికి కళ్లద్దాలు అందజేశారు. సోమవారం కంటి వెలుగు శిబిరం ముగింపు కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బందిని ఇల్లందకుంట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఘనంగా సన్మానించారు. అనంతర డాక్టర్ తులసీదాస్ మాట్లాడారు. మండలంలోని 18 గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, వైద్యాధికారి అఖిల్ కుమార్, రవికిరణ్, రామనాథం, రాజు, రవీంద్రనాథ్, సత్యమ్మ, రజిత, సృజన, మమత తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

శంకరపట్నం: మండలంలోని రాజాపూర్ గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పిన్‌రెడ్డి వసంత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాతంగి లక్ష్మి, వైద్యాధికారి కీర్తన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

‘స్వచ్ఛ్ శహర్’ విజయవంతం చేయాలి

- మేయర్ సునీల్ రావు

కరీంనగర్ కార్పొరేషన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ్ షెహర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేయర్ సునీల్‌రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్ తరహాలో మరో స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. సోమవారం నుంచి జూన్ 5వ తేదీ వరకు మున్సిపాలిటీల వారీగా జరిగే ఈ పోటీలో అవార్డు సాధించాలన్నారు. స్వచ్ఛ శహర్‌లో భాగంగా రెడ్యూజ్, రీయూజ్, రీసైకిల్‌కు ఉపయోగపడే వస్తువులను సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. జూన్ 10న అవార్డుల ప్రదానం చేస్తారని తెలిపారు. డివిజన్ల వారీగా కార్పొరేటర్ల సహకారంతోసమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో కమిషనర్ సేవా ఇస్లావత్, అదనపు కమిషనర్ స్వరూపరాణి, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్, శానిటరీ సూపర్‌వైజర్ రాజమనోహర్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, సీవోలు,ఆర్పీలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవానులు పాల్గొన్నారు.

నగరంలో 24 చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 24 చోట్ల సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నట్లు మేయర్ తెలిపారు. 42వ డివిజన్ జయప్రకాశ్‌నగర్ కాలనీలో రూ.20లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌తో పాటు ఫ్రీవైఫై, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. డివిజన్‌లో ఇప్పటికే ఆదర్శనగర్, జేపీఎస్ నగర్, ప్రశాంత్‌నగర్, క్రిస్టియన్ కాలనీల్లో అంతర్గత రోడ్లను పూర్తి చేస్తున్నామని, ఆదర్శ నగర్ నుంచి కోర్టు వరకు ఉన్న ప్రధాన రహదారితో పాటు ఓల్డ్ ఎంప్లాయిమెంట్ చౌరస్తా వరకు రోడ్డు, రెనే హాస్పిటల్స్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యాయన్నారు. రామాలయం నుంచి తేజ స్కూల్ వరకు రోడ్డు పని కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వనజ అశోక్‌రావు, ఈఈ మహేందర్, డీఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్‌లోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం, టవర్‌సర్కిల్, జ్యోతినగర్, కొత్త లేబర్ అడ్డాలలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సోమవారం కార్మిక శాఖ కరీంనగర్ ఉప కమిషనర్ ఎం.కోటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమాల్లో కార్మికశాఖ అధికారి ఎండీ నజీర్‌అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ మనోజ్, జూనియర్ అసిస్టెంట్ మధుకర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సన్మానం

కరీంనగర్: కరీంనగర్‌లో రూ.20 కోట్ల వ్యయంతో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి అనుమతిపత్రాలు అందజేసిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో వైఎస్సార్‌టీపీ రాష్ట్ర నాయకుడు, అడ్వయిజరీ బోర్డు కమిటీ సభ్యుడు సింగిరెడ్డి భాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బొకే అందజేసి శాలువాతో సన్మానించారు.

గోనె సాల్మన్‌రాజ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

కరీంనగర్: త్వరలో ఖాళీ అయ్యే గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి బీఆర్‌ఎస్ సీనియర్ క్రైస్తవ నాయకుడు, తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సాల్మన్‌రాజ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి సముచితంగా గౌరవించాలని టీయూసీపీఏ జిల్లా ఇన్‌చార్జి, ఎస్.తిమోతి జయరాజ్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర రాజధానిలో 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించి చరిత్ర సృష్టించారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని క్రైస్తవ కమ్యూనిటీ ద్వారా ముఖ్యమంత్రితో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న సాల్మన్‌రాజ్‌పే ఎమ్మెల్సీ పదవికి నామినేట్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి పాస్టర్ కుమార్, ప్రేయర్ కోఆర్డినేటర్ పాస్టర్ డి.సాలమన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.